క్లుప్తంగా

జాబ్ కార్డు ఉంటే పనులు కల్పించండి



ఎన్.పీ.కుంటలో ఉపాధి హామీ పనుల వద్ద మస్టర్లను తనిఖీ చేస్తున్న ఏపీడీ

ఎన్‌పీకుంట: జాబ్‌కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధిహామీ పనులు కల్పించాలని ఏపీడీ చంద్రశేఖర్ ఫీల్డ్ సిబ్బందిని ఆదేశించారు. ఎన్.రెడ్డివారిపల్లిలోని చెరువులో పూడికతీత, ఎన్.పీ.కుంటలో కొండ ప్రాంతంలో ట్రెంచుల పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. వేతనదారుల మస్టర్లను తనిఖీ చేశారు. మస్టర్లలో కొట్టివేతలు లేకుండా కూలీల హాజరు వేయాలని ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు సూచించారు. నిర్దేశించిన కొలతలతో పనులు చేస్తే కూలి గిట్టుబాటు అవుతుందన్నారు.

నేడు వలంటీర్లకు 'వందనం'

కదిరి టౌన్: పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఉదయం 9గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీవారిబాబు తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పాల్గొంటారని తెలిపారు.

'ఆర్డీటీ సెట్' హాల్‌టికెట్ల అందజేత



హాల్‌టికెట్‌లను పంపిణీ చేస్తున్న ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ

గాండ్లపెంట: ఉచిత విద్య కోసం నిర్వహించే ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకున్న 32 మంది విద్యార్థులకు కదిరి రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ మంగళవారం స్థానిక ఆర్డీటీ కార్యాలయంలో హాల్‌టికెట్లు అందజేశారు. ఏటిఎల్ క్రిష్టా మాట్లాడుతూ ఈ నెల 29న కుమ్మరవాండ్లపల్లి స్పేస్ కళాశాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు హాల్‌టికెట్ తో పాటు పెన్ను, రైటింగ్‌ప్యాడ్ తీసుకువెళ్లాల్సి ఉందన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

గాండ్లపెంట: స్థానిక ప్రాథమిక సహకార సంఘంలో కదిరి ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకటాచలం ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై ఖాతాదారులకు మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన కల్పించారు. ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటీపీ నంబర్లు, బ్యాంకు ఖాతా నంబర్లను ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి, పీఎం సురక్షబీమా యోజన, ప్రమాద బీమా పథకాలపై అవగాహన కల్పించారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న దృశ్యం

ధర్మవరం రూరల్: చిగిచెర్ల, చింతలపల్లి గ్రామాల్లో ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. ఫలితంగా రక్షిత తాగునీటి పథకాలు పనిచేయడం లేదు. తక్షణం స్పందించిన ఎంపీడీఓ మమతాదేవి, సర్పంచ్ బాబయ్య, వైస్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఆయా గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయించారు.

చురుగ్గా విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ పనులు



పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

బత్తలపల్లి: యర్రాయపల్లి, సంజీవపురం మధ్య గాలివానకు కూలిన విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి. మంగళవారం అనంతపురం ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(అనంతపురం టౌన్, ఆపరేషన్స్) జేవీ రమణ, అనంతపురం రూరల్ ఈస్టు, ఆపరేషన్ కె.రఘు పర్యవేక్షించారు. ట్రాన్స్‌కో ఏఈ శివయ్య పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

కదిరి అర్బన్: కదిరి కుంట్లపల్లి గ్రామంలో నీటి సమస్య పరిష్కారమైంది. ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ రజనీష్‌రెడ్డి మంగళవారం నూతన బోరు వేయించడంతో తాగునీరు పుష్కలంగా లభించింది. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి మమత పాల్గొన్నారు.

జగనన్న గుండెచప్పుడు వలంటీర్ వ్యవస్థ



అవార్డులు పొందిన వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

- 'వలంటీర్లకు వందనం' కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి
- ఐదుగురికి సేవా రత్న, 211 మందికి సేవా మిత్ర అవార్డులతో సత్కారం

తనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుండెచప్పుడు వలంటీర్ల వ్యవస్థ అని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. కొక్కంటిక్రాస్‌లో ఉన్న పోలం సిద్దారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఎంపీపీ వైవీ కౌసల్య ఆధ్వర్యంలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో పచ్చచొక్కాల నాయకులు అడ్డంగా దోచుకున్నారన్నారు. పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు పచ్చచొక్కా నాయకుల చుట్టూ నెలల తరబడి తిరిగినా న్యాయం జరగలేదని విమర్శించారు. అయితే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్ జగన్.. గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. వలంటీర్లు పారదర్శకంగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తెస్తుండడంతో ఓర్వలేని టీడీపీ నాయకులు వలంటీర్ వ్యవస్థపై బురదజల్లే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వలంటీర్ల సేవలను గుర్తించి సీఎం వైఎస్ జగన్ వారిని సత్కరించడం గొప్ప విషయమన్నారు. అనంతరం మండలంలో ఐదు మందికి సేవా రత్న, 211 మందికి సేవా మిత్ర అవార్డులు అందించి ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఈతోడు ఎంపీటీసీ ఈశ్వరప్ప ఆత్మశాంతికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఎంపీడీఓ పూల నరసింహులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఈఓఆర్డీ ఆనందయ్య, సర్పంచులు సురేష్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాగేంద్ర, రామచంద్రారెడ్డి, మునేనాయక్, రెడ్డెప్పనాయుడు, ఎంపీటీసీలు ఆదినారయణ, జయప్రద, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్, నాయకులు శ్రీనివాసుల నాయుడు, నీలకంఠారెడ్డి, నాగభూషణరెడ్డి, చిన్నపరెడ్డి, శ్రీహరిరెడ్డి, సిద్దారెడ్డి, చిదానంద రెడ్డి, అశోక్‌రెడ్డి, పూల శీనా, శివశంకర్, గంగప్ప నాయుడు, హేమశేఖర్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, రెడ్డిపీరా, ఎస్సీ సెల్ శ్రీనివాసులు, రామకృష్ణ, ఎంబీ నరసింహులు, మాజీ ఎంపీటీసీ ఆది, రమేష్‌నాయక్, చంద్రమోహన్, శంకర్‌రెడ్డి, జయరాంనాయక్ పాల్గొన్నారు.

అర్హత ఉంటే ముంగిటకే సంక్షేమ పథకాలు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు: సీఎం వైఎస్ జగన్ ఆధ్వర్యంలో కుల మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జౌకలకొత్తపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని హరిపురం, తనకంటిపల్లి, కందుకూరిపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేసి ఆ కుటుంబానికి జరిగిన లబ్ధిని వివరించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా పలువురు గ్రామస్తులు చెప్పిన సమస్యలను ఓపిగ్గా విన్నారు. వృద్ధులు, వికలాంగులతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీపై ఆరా తీశారు. ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలకు జగనన్న ఇళ్లు మంజూరు చేయాలని హౌసింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు తోడుగా నిలిచి మీ బిడ్డ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, శివశంకర్‌రెడ్డి, సర్పంచులు నరసమ్మ, శ్రీధర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, మోహన్‌రెడ్డి, ఆదినారాయణ, ఎంపీటీసీ జయమ్మ, రాష్ట్ర బట్రాజుల సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రాజు, సొసైటీ అధ్యక్షుడు బొట్టుస్వామి, సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల పరిశీలకులు గంగాద్రి, నాయకులు నక్కలచిన్నప్ప, నాగరాజు, ఉత్తప్ప, మీసాల నాగరాజు, సిభుక్తుల్లా, బాషా, లక్ష్మీనారాయణరెడ్డి, రంగారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీరాములు, లక్ష్మీరెడ్డి, రమేష్, రాజన్న, హరినాథరెడ్డి, సుధాకర్‌రాజు, శ్రీనివాసరెడ్డి, లక్ష్మి, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ఎమ్మెల్యే సోదరుడు వెంకటకృష్ణారెడ్డిని సత్కరిస్తున్న గ్రామ పెద్దలు

బత్తలపల్లి: మండలంలోని కోడేకండ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో మంగళవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితులు మంజునాథశర్మ ఆధ్వర్యంలో వివిధ పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఆయన సోదరుడు వెంకటకృష్ణారెడ్డి హాజరై అమ్మవారికి పూజలు చేశారు. తర్వాత ఎమ్మెల్యే, ఆయన సోదరుడిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, ముష్టూరు చిన్న నరసింహారెడ్డి, ఆంధ్రా నారాయణస్వామి, బ్యాళ్ల వెంకటరాముడు, వైఎస్సార్‌సీపీ నాయకులు బండి వీరనారప్ప, లక్ష్మీనారాయణ, బ్యాళ్ల పెద్దయ్య, దేవరప్ప, ఆర్వేటి సోమశేఖర్ పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ

- ఆర్‌డీఓ తనిఖీతో వెలుగులోకి



బొంతలపల్లి-1 కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీఓ రాఘవేంద్ర

తనకల్లు: మండల పరిధిలోని బొంతలపల్లిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను కదిరి ఆర్డీఓ రాఘవేంద్ర మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత బొంతలపల్లి-1 కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. భవనం పాతది కావడంతో ఇబ్బందులు పడుతున్నట్లు కార్యకర్త, గ్రామస్తులు ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం బొంతలపల్లి -2 కేంద్రాన్ని సందర్శించేందుకు వెళ్లగా తలుపులు మూసివేసి ఉండటంతో ఆరా తీశారు. అంగన్‌వాడీ కార్యకర్త కదిరి నుంచి వచ్చి వెళ్తోందని, దీంతో కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మితో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్రం నిర్వహణ సరిగా లేకపోతే మీరేం చేస్తున్నారని ప్రశ్నించారు. సిబ్బందికి మెమో జారీ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ మధునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుగూళ్ల మార్కెట్ పరిశీలన



పట్టుగూళ్ల మార్కెట్‌ను పరిశీలిస్తున్న రమణారెడ్డి

ధర్మవరం రూరల్: ధర్మవరం పట్టుగూళ్ల మార్కెట్‌ను మంగళవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి పరిశీలించారు. పట్టుగూళ్ల నాణ్యత, ధరలు, దిగుబడులు తదితర వాటి గురించి రైతులతో మాట్లాడారు. గతంలో మల్బరీ సాగు చేయాలంటే ఎన్నో వ్యయప్రయాసాలు ఉండేవని, ప్రస్తుతం ఆధునిక పద్ధతులతో మల్బరీ సాగు లాభదాయకంగా ఉందని రైతులు తెలిపారు.

న్యాయమైన పరిహారం ఇవ్వండి

ఓడీ చెరువు: తమకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని ఎక్స్‌ప్రెస్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు భూములు కోల్పోయిన కొండకమర్ల, కొండతిమ్మయ్య గారిపల్లి, నాయనకోట, నాయనకోటతండా, వీరప్పగారిపల్లి, చెరువు మునెప్పగారిపల్లి గ్రామాల రైతులు కోరారు. ఈమేరకు మంగళవారం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎకరాకు రూ.2.50 లక్షలు మాత్రమే ఇవ్వడంతో తమకు నష్టం జరుగుతోందన్నారు. గోరంట్ల, పుట్టపర్తి మండలాల రైతులకు ఇచ్చినట్లుగా ఎకరాకు రూ.15 లక్షలు ఇవ్వాలని కోరారు.

వలంటీర్లకు సత్కారం



వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

రామగిరి: పేరూరులోని సచివాలయంలో వలంటీర్లకు సత్కార కార్యక్రమాన్ని అధికారులు మంగళవారం నిర్వహించారు. పేరూరు-1, పేరూరు -2 సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లకు ఎంపీడీఓ ఆజాద్, ఎంపీపీ కరెన్న, జెడ్పీటీసీ నాగార్జున, సర్పంచ్ రాజేష్ సన్మానించారు. వలంటీర్లు చేసిన సేవలను వారు కొనియాడారు.

ఆర్బీకేకు చేరిన విత్తన వేరుశనగ

నల్లమాడ: రాయితీ విత్తన వేరుశనగ కాయలు మంగళవారం మండలానికి చేరాయి. యర్రవంకపల్లి రైతు భరోసా కేంద్రానికి 334 ప్యాకెట్లు సరఫరా కాగా స్థానిక రైతులతో కలిసి వ్యవసాయాధికారిణి సుమతి విత్తన కాయల నాణ్యతను పరిశీలించారు. ఈనెల 29 నుంచి పంపిణీ ఉంటుందని ఏఓ తెలిపారు.

రాళ్ల ట్రాక్టర్ బోల్తా

ధర్మవరం అర్బన్: పట్టణంలోని సబ్‌జైలు సమీపంలో మంగళవారం సాయంత్రం రాళ్ల లోడుతో వస్తున్న ట్రాక్టర్ బోల్తాపడింది. ప్రమాదంలో డ్రైవర్ రామ్‌గోపాల్‌నాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతివేగంతోనే ఈఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. వన్‌టౌన్ పోలీసులు క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిద్దాం



కనగానపల్లిలో టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

కనగానపల్లి: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ టర్నీలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన శ్రీ సత్యసాయి, ఫాదర్ ఫెర్రర్, వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రజాప్రతినిధులతో కలసి క్రికెట్ ఆడటంతో పాటు టాస్ వేసి మద్దెలచెరువు– నెమలివరం గ్రామాల మధ్య జరిగే మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాప్తాడు నియోజవర్గంలోని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఈ టోర్నమెంట్‌ను నియోజవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారన్నారు. ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, ఎస్‌ఐ హనుమంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, యూత్ కన్వీనర్ అంకె అశోక్, నాయకులు భాస్కరరెడ్డి, లాయర్ నల్లప్ప, పెద్దిరెడ్డి, గోపాల్, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, మల్లికార్జున పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ మైదానంలో శ్రీ సత్యసాయి, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీని రాప్తాడు వైఎస్సార్ సీపీ సీనియర్ నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం కొండికిందపల్లి, నరసింగరాయనిపల్లి జట్ల మధ్య పోటీ జరగ్గా నరసింగరాయనపల్లి జట్టు విజయం సాధించింది. ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు డోలు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి, నాయకులు ఎస్‌టీడీ శ్రీనివాస రెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన జనరంజకం



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలన జనరంజకంగా సాగిందని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి తెలిపారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు డోలు రామకృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి, నాయకులు ఎస్‌టీడీ శీన, పవన్ కుమార్, సర్పంచులు కేశవరెడ్డి, ఓబులేసు, రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంటల మారెమ్మకు జ్యోతులు



ప్రత్యేక అలంకరణలో గంటల మారెమ్మ తల్లి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామ సమీపంలో వెలసిన మహిమాన్విత గంటల మారెమ్మకు జ్యోతుల ఉత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. యువతులు జ్యోతులు, బోనాలతో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలయానికి కాలినడకన వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉత్సవాలకు విచ్చేసిన బంధుమిత్రులతో గ్రామంలోని ప్రతి ఇంటిలో సందడి నెలకొంది.

సంక్షిప్త సమాచారం

వైఎస్సార్ బీమా అందజేత

గాండ్లపెంట: మండల కేంద్రానికి చెందిన యువకుడు యు.నవీన్(25) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయంగా సర్పంచ్ రహంతుల్లా మంగళవారం రూ.10వేలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యదర్శి మహమ్మద్‌రఫీ, వైఎస్సార్‌సీపీ నాయకులు గజ్జలరవీంద్రారెడ్డి, పామిడి ఇక్బాల్, సంక్షేమ కార్యదర్శి, వలంటీర్లు పాల్గొన్నారు.

విరాళం అందజేత

నల్లచెరువు: మండల పరిధిలోని కల్లిపల్లిలో వెలసిన శ్రీ భైరవేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం చేసేందుకు వైఎస్సార్ సీపీ నాయకుడు పాల్యం సుధాకర్ మంగళవారం రూ.20 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

నేడు వైఎస్సార్ క్రికెట్ టోర్నీ

రామగిరి: పేరూరులో బుధవారం డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ కర్రెన్న, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్, జెడ్పీటీసీ నాగార్జున మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ నేత తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి హాజరవుతారన్నారు.

అరిషడ్వర్గాలను జయిస్తే మోక్షం

బత్తలపల్లి: అరిషడ్వర్గాలు(ఆరు అంతర్గత శత్రువులు) మనిషిని ఎంతటి స్థాయికైనా దిగజారుస్తాయని బత్తలపల్లి స్పిరుచ్వల్ సొసైటీ ధ్యాన జ్ఞాన దాతలు మదనాపు కొండన్న, నిర్మల దంపతులు సూచించారు. సుబ్బారావుపేట గ్రామంలో ధ్యాన మాస్టర్ మందల నాగేంద్ర ఆధ్వర్యంలో జరుగుతున్న ధ్యాన జ్ఞాన శిక్షణా తరగతుల్లో మంగళవారం వారు పాల్గొని మాట్లాడారు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం అనే అరిషడ్వర్గాలను జయిస్తే మోక్ష ప్రాప్తి, ఆనందం, ఉత్తమ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ధ్యానం సర్వరోగ నివారిణి అని వివరించారు.

ప్రతి రైతుకూ విత్తన కాయలు

ఓడీ చెరువు: ఖరీఫ్‌లో వర్షాధారం కింద వేరుశనగ సాగు చేసే ప్రతి రైతుకూ రాయితీ విత్తన వేరుశనగ కాయలు అందజేయనున్నట్లు ఎంపీడీఓ పోలప్ప అన్నారు. అల్లాపల్లి రైతు భరోసా కేంద్రంలో పంపిణీ చేస్తున్న విత్తన పర్మిట్లను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రాయితీ విత్తన కాయలను ఈ నెల 29 నుంచి అందచేయనున్నట్లు చెప్పారు. సర్పంచు వెంకటరమణ, వీఏఏ బాబ్‌జాన్ రైతులు ఉన్నారు.

వలంటీర్ పోస్టుకు దరఖాస్తులు

తలుపుల: తలుపుల-2 సచివాలయం పరిధిలో ఖాళీగా (ఎస్‌సీ జనరల్) ఉన్న వలంటీర్ పోస్టుకు ఈ నెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రామానాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనే వారు స్థానికుడై పదో తరగతి పాసై 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలన్నారు.

పూడిక తీత పనుల పరిశీలన

పుట్టపర్తి: అమృత్ సరోవర్‌లో భాగంగా బుక్కపట్నం మండలం గూనిపల్లి చెరువులో ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న పూడిక తీత పనులను మండల ప్రత్యే అధికారి రాజశేఖర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పూడిక తొలగింపుతో నీటి సామర్థ్యం పెరగటంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. అనంతరం మస్టర్లను పరిశీలించారు. తర్వాత ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఈ జమునాబాయి, ఏపీఓ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహించిన ఎంపీడీఓ

నల్లచెరువు: తలమర్లవాండ్లపల్లి సచివాలయ పరిధిలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ శకుంతల మంగళవారం తనిఖీ చేశారు. వి.రమణప్ప పల్లినుంచి అయ్యవారి బావి వరకూ రూ.8 లక్షలతో జరుగుతున్న మట్టి రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం గురోజివాండ్ల పల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని, యర్రగుంటపల్లి సచివాలయాన్ని సందర్శించారు. తర్వాత ఆర్‌బీకేను తనిఖీ చేసి వేరుశనగ విత్తన కాయల పంపిణీకి సంబంధించి పేర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి రమణప్ప నాయుడు పాల్గొన్నారు.

రిలే దీక్షలు

ధర్మవరం అర్బన్: ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాంనాయుడు, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేశారు.

దహన వాటిక నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని కదిరి–హిందూపురం, మూర్తిపల్లి రోడ్ల కూడలి వద్ద కదిరి పొరంబోకు స్థలంలో చేపట్టిన శవదహన వాటిక నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని మూర్తిపల్లి వాసులు కోరుతున్నారు. ఇక్కడ దహన వాటిక నిర్మాణం జరిగితే మృతదేహాలను ఖననం చేసిన సమయంలో వచ్చే దుర్వాసన భరించలేమన్నారు. సమీపంలోనే శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. ఆ నిర్మాణాన్ని ఆపాలని గతంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశామని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రేపు 'వలంటీర్లకు వందనం'

నల్లచెరువు: మండల కేంద్రంలోని గీతామందిరంలో గురువారం ఉదయం 9 గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కె.రమణారెడ్డి మంగళవారం తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి హాజరవుతారన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

ఎన్‌పీకుంట: ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సచివాలయ ఉద్యోగులు చొరవ చూపాలని ఎంపీడీఓ ఆదినారాయణ సూచించారు. ధనియానిచెరువు గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించారు. అర్జీలను త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. అనంతరం సోమరాజుకుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కదిరిటౌన్: విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న దృష్ట్యా పట్టణంలోని బండారునగర్, సైదాపురం, ఎస్సీకాలనీ, ఎర్రగుంటపల్లి, కుమ్మరవాండ్లపల్లి, జగనన్న కాలనీ, అభిరుచిదాబా ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కదిరి ఏడీఏ షాజహాన్ తెలిపారు. వినియోగ దారులు సహకరించాలని కోరారు.

మద్యం మత్తులో హల్‌చల్

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం రాచువారిపల్లి గ్రామంలో ఓ వ్యక్తి మద్యం మత్తులో చేస్తున్న చేష్టలకు గ్రామస్తులు విసిగిపోయి మంగళవారం పుట్టపర్తి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన భక్తవత్సలం తాగుడుకు బానిసయ్యాడు. నిత్యం తాగి గ్రామంలో తిరుగుతూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, దీంతో మహిళలు భయాందోళనకు గురవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

తనకల్లు: దిగువ చెక్కువారిపల్లిలోని రామాలయం నాల్గో వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. తర్వాత కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈదురు గాలులకు నేలకొరిగిన అరటి



నేలకూలిన పంట

ముదిగుబ్బ: సానేవారిపల్లి గ్రామంలో వీచిన ఈదురు గాలులతో గ్రామానికి చెందిన ఉబ్బర ఓబిరెడ్డి అనే రైతుకు చెందిన 3 ఎకరాల అరటి పంట నేలకొరిగింది. పది రోజుల్లో పంట కోయాలని భావించామని, ఇంతలోనే ఈదురు గాలులతో పంట ధ్వంసమై సుమారు రూ.15 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధిత రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

బీమా మొత్తం అందజేత



బీమా మొత్తాన్ని చెక్కురూపంలో అందజేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: కరోనా సమయంలో విధి నిర్వహణలో ఉండగా మృతి చెందిన కదిరి డిపో కండక్టర్ రమేష్ భార్యకు ప్రావిడెంట్ ఫండ్ ఇన్సూరెన్స్ నుంచి మంజూరైన రూ.6 లక్షల బీమాను మంగళవారం కదిరి డీఎం మైనోద్దీన్ చెక్కు రూపంలో అందజేశారు. ఆర్టీసీ ఎండీ కృషితోనే మొత్తం చెల్లింపులు వేగవంతంగా జరుగుతున్నాయని డీఎం తెలిపారు. బాధిత కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించేందుకు సంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు.